## కందుకూరు ఆర్టీసీ డిపో వద్ద ధర్నా




**కందుకూరు శిఖరజనసాక్షి:** ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కందుకూరు డిపోలో గ్యారేజీ గేటు వద్ద గేటు శనివారంధర్నా నిర్వహించారు. ప్రధానంగా విద్యుత్ బస్సులు కోసం ఆర్టీసీ డిపోలను ఖాళీ చేయించే అంశంపై ధర్నా జరిగింది.ఆర్టీసీలో అన్ని కేటగిరీలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని శ్రీ శక్తి పథకం విజయవంతం కోసం మూడు వేల కొత్త బస్సులు కొని ఆర్టీసీ కి అప్పజెప్పాలని ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డివై కొండలు పాల్గొని పెండింగ్లో ఉన్న డిఏ అరియర్స్, 12వ పీఆర్సీ వెంటనే ప్రకటించాలని,ఎలక్ట్రికల్ బస్సులు ఆర్టీసీ ద్వారా మాత్రమే నడపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం.మహేష్ గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.స్వామి ఎస్.కె.రామతుల్లా,సిసిఎస్ డెలిగెట్ నల్లూరి సుబ్బారావు పాల్గొన్నారు.

## శ్రీనివాసరెడ్డి ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం



**కందుకూరు శిఖరజనసాక్షి:** కరేడు గ్రామంలో కంటి సమస్యతో బాధపడుతున్న పాదాల శ్రీనివాసరెడ్డి ఆపరేషన్ కోసం శనివారం ఆర్థిక చేయూత అందించారు.విషయం తెలుసుకున్న బుర్రా మధుసూదన్ యాదవ్ అభిమాని పెల్లేటి భాస్కర్‌రెడ్డి ఆయన పుట్టినరోజు వేడుకలలో భాగంగా 6వేల శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం అందించారు.ఆర్థిక సాయం అందించిన భాస్కర్ రెడ్డిని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పందలపు సుందరమ్మ, మహిళా అధ్యక్షురాలు,మిరియం మాధవి, సభ్యులు చీదెళ్ళ కుమారి పాల్గొన్నారు.

## పెంచిన డీజిల్ ధరలు తగ్గించాలని నిరసన




**కందుకూరు శిఖరజనసాక్షి:** కందుకూరు పట్టణం గవర్నమెంట్ హాస్పటల్ వద్ద పెంచిన పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమం శనివారం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి ఎస్సై గౌస్ మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ ధరలు పెరగటం వల్ల ప్రజలపై భారాలు పడతయని,వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్.మున్వర్ సుల్తానా,ఎస్కే మల్లికా,ఎం పద్మ,సీఐటీయూ పట్టణ అధ్యక్షులు జి.రమేష,డి ఎం.రాయుడు,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ధన్యాసి మహేష్ బాబు, నరసింహ,ఎస్కే షబ్బీర్ పాల్గొన్నారు.

## ఘనంగా రామ్‌రతన్ జి.7వ వర్ధంతి వేడుకలు





**కందుకూరు శిఖరజనసాక్షి:** ఉలవపాడు మండలంలో రాజుపాలెం వేంచేసియున్న సాయిబాబా మందిరంలో శనివారం రామ్‌రతన్ జి.7వ వర్ధంతి కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సాయి నాథ భక్తులు ఉదయం అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి రామ్‌రతన్ జి గురువు గారికి పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో సాయినాథ భక్తులు. రామ్ రతన్ జి భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది

# మొగిలిచర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తుల అనుభవాలు

**కందుకూరు శిఖరజనసాక్షి:** సీతారాంపురం నుంచి కోటయ్యను మాట్లాడుతున్నాను..ఈ మధ్య నువ్వు నువ్వు హైదరాబాద్ వెళ్ళావని చెప్పారు.హైదరాబాద్ నుంచి వచ్చేసావా.రేపు పొద్దున గుడి కొస్తావా మేము పొద్దున్నే వస్తామయ్యా అంటూ గుక్క తిప్పుకోకుండా గబగబ సెల్‌లో ఆ పెద్దాయన చెప్పుకుపోతున్నాడు.ఆయన ఫలానా అని గుర్తుకు తెచ్చుకోవడానికి కొద్దీ సమయం పట్టింది నాకు.ప్రకాశం జిల్లా,గుడ్లూరు మండలం పూరేటిపల్లి గ్రామ వాస్తవ్యులు చుంచు కోటయ్య హైదరాబాద్ నుంచి తిరిగొచ్చి మూడు రోజులు దాటింది.ఇప్పుడు కూడా స్వామివారి మందిరం వద్దే ఉన్నాను.రేపు కూడా ఉంటాను అన్నాను.కోటయ్య అబ్బాయి గోపి బెంగళూరులో సాఫ్టువేర్ ఇంజినీర్. భార్య సాహితి మూడేళ్ల వయసున్న కుమారుడు..పేరు కౌశిక్.వాళ్ళకుటుంబం అంతా దత్తాత్రేయుడి భక్తులే..ఏ చిన్న కష్టం వచ్చినా మొగిలిచెర్లలోని శ్రీ దత్తాత్రేయ స్వామి సమాధి వద్దే చెప్పుకుం టారు.అన్నమాట ప్రకారం కోటయ్య దంపతులు ఆ ప్రక్కరోజు.పైగా ఆ రోజు ఆదివారం తమ కొడుకూ కోడలూ. మనుమడితో కలిసి వచ్చారు.ఆ దంపతుల ముఖంలో చాలా సంతోషం తాండవిస్తోంది.కొడుకూ కోడలూ కూడా సంతోషంగా వున్నారు. నేనేమీ అడగకుండానే. నా ప్రక్కన కుర్చీలో కూర్చుని.మావాడికి కొడుకు పుట్టా



డనినీకు తెలుసుకదా. అంతా ఈ స్వామివారి కృపే.కాకుంటే ఆ పిల్లవాడికి మాటలు రాలేదు. నాలుగో ఏడు వస్తోంది..పిల్లవాడికి మాటలు రాలేదు. కొడుకు కోడలూ బాగా తల్లడిల్లిపోయారు.ఈ స్వామికి మ్రొక్కుకోండి..మనలను ఇంతకాలం చల్లగా చూసాడు..ఆయనే ఈ కష్టం కూడా తీరుస్తాడు అని చెప్పానయ్యా..పిల్లలిద్దరూ భక్తిగా స్వామికి మనసులోనే దణ్ణం పెట్టుకున్నారు.తమ కుమారుడికి మాటలు వస్తే.ఈ మొగిలిచెర్ల మందిరం వద్ద ఒక ఆదివారం నాడు అన్నదానం చేయిస్తామని మ్రొక్కుకున్నారయ్యా..ఆ స్వామి కరుణించాడు..మనుమడికి మాటలు వచ్చాయి.ఈరోజు స్వామివారికి పొంగలి పెట్టుకొని.మ్రొక్కు చెల్లించుకుందామని అందరమూ వచ్చాము.అదీసంగతి అనిఅన్నారు.ఆదివారం నాడు భక్తులు ఎక్కువమంది వుంటారు.ఆరోజు అన్నదానం చేయాలని వాళ్ళు అనుకున్నారు.ఎంత ఖర్చు అవుతుందో మా సిబ్బందిని అడిగి,వివరాలు తెలుసుకొని.అంత మొత్తాన్ని విరాళంగా ఇచ్చారు. తిరిగి వాళ్ళ ఊరుకు వెళ్లేముందు.శ్రీ స్వామివారి సమాధి వద్దకు మరొక్కసారివెళ్ళి,నమస్కారం చేసుకొని వచ్చారు.ఈ ఆధునిక కాలంలో వైద్య శాస్త్రం ఎంతో పురోగతి చెందింది.దాదాపు ప్రతి లోపాన్నీ సరిచేసే వైద్య పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అటువంటి పద్ధతులకు కూడా అందని వాటిని దైవం మాత్రమే సరి చేయగలడు.దైవసహాయం కోసం నీవేమి ధనాన్ని ఖర్చు పెట్టనక్ఖరలేదు.అందుకు కావలసిందల్లా భక్తి, విశ్వాసాలే.సర్వస్య శరణాగతి చెందడమే.ప్రారబ్ధాన్ని తొలగించడం సాధ్యం కాదు అని మొగిలిచర్ల స్వామివారు తరచూ చెప్పేవారు. కాకుంటే సద్గురువుకు,దైవానికి శరణాగతి చెందితే. ప్రారబ్ధ తీవ్రతను తగ్గిస్తారుఅని కూడా చెప్పే వారు. పై కుటుంబం విషయంలో అదే జరిగింది.సర్వం.. శ్రీ దత్తకృప!శ్రీ దత్తాత్రేయ స్వామివారి మందిరం వద్ద ఏర్పాట్లు కొఱకు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్:పవని కృష్ణ కిరీటి:72078 75712 (పవని నాగేంద్రప్రసాద్..శ్రీ దత్తాత్రేయ స్వామి మందిర ం. మొగలిచెర్ల గ్రామం.లింగసముద్రం మండలం. ప్రకాశం జిల్లా పిన్:523114..సెల్..94402 66380- 99089 73699)

# మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆదాయం రూ 12,59,420



**వలేటివారిపాలెం శిఖరజనసాక్షి:(మాల్యాద్రి):** రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్,నరసింహాచార్యులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారి ఎస్.చంద్రశేఖర్ భక్తుల ద్వారా దేవాలయానికి రూ12,59,420 వచ్చినట్లు తెలిపారు. అష్టోత్తర పూజల ద్వారా రూ9,750లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ20,320లు,తలనీలాలు టిక్కెట్లు ద్వారా 56,450లు,వాహనపూజల ద్వారా రూ 3,680లు,స్థలపు రాణం రూ200లు,రూమలు అద్దెలు ద్వారా రూ 34,360లు,కవర్లు ద్వారా రూ8, 500లు,ప్రత్యేక దర్శనం రూ4,10,200లు, లడ్డుప్రసాదం ద్వారా రూ. 2,53,075, అన్నదానం ద్వారా4,62,885 లుఆదాయం వచ్చినట్ల ఆలయ అధికారి చంద్రశేఖర్ తెలిపారు.ఆలయ సూపరింటెండెంట్ ప్రసాద్,సిబ్బంది మోహనరావు, మదుసూదనరావు,సుబ్బారావు తదితరులు భక్తుల దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

# రైతులందరూ ఐడీ కార్డుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి-ఏఓ శేషారెడ్డి



**వలేటివారిపాలెం శిఖరజనసాక్షి:(మాల్యాద్రి):** ప్రభుత్వం అందించే అన్ని రకాల సహాయాలు, రాయితీలు, వ్యవసాయ పథకాలను సులభంగా పొందేందుకు రైతులందరూ తప్పనిసరిగా అగ్రి స్టాక్ రైతు రిజిస్ట్రేషన్ చేసు కోవాలని వలేటివారిపాలెం మండల వ్యవసాయ అధికారి శేషారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న రైతులకు ప్రత్యేకంగా రైతు ఐడీ కార్డు జారీ చేయబడుతుందని తెలియజేశారు.భవిష్యత్తులో ఈ ఐడీ కార్డు ఉంటేనే ప్రభుత్వ ప్రయోజనాలన్నీ నేరుగా అందుతాయని ఆయన స్పష్టం చేశారు.రైతు ఐడీ కార్డు ద్వారా కలిగే ప్రయోజనాలు పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ పథకాల నగదు బదిలీ. యూరియా,ఎరువులు,నాణ్యమైన విత్తనాల పంపిణీ.సబ్సిడీపై లభించే ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లుఅందుతాయని చెప్పారు.రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఉచితంగా ఈ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునన్నారు. **కావలసిన పత్రాలు:** ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్ బుక్ (భూమి వివరాలు),మొబైల్ నంబర్(ఆధార్‌కు లింక్ అయిఉండాలి),మండలంలోని రైతులందరూ వెంటనే తమ పేర్లను నమోదు చేయించుకోని, తద్వారా ప్రభుత్వ లబ్ధిని ఎలాంటి ఇబ్బంది లేకుండా పొందాలని మండల వ్యవసాయ అధికారి శేషరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## గ్రీన్ ఆంధ్ర లక్షసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి






**వలేటివారిపాలెం శిఖరజనసాక్షి:(మాల్యాద్రి):** కందుకూరు అంగన్‌వాడీ ప్రాజెక్టు వలేటివారిపాలెం 2 సెక్టారులో సీడీపీఓ కే. ఉషారాణి సూచన మేరకు నూకవరం అంగన్‌వాడీ సెంటర్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది.సూపర్ వైజర్ సునీత మాట్లాడుతూ గ్రామస్తులకు స్వచ్ఛ గ్రామం-ప్లాస్టిక్ రహిత గ్రామం-గ్రీన్ ఆంధ్ర లక్షసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి క్లాత్ బ్యాగ్స్, పునర్వినియోగ వస్తువుల వినియోగం ప్రోత్సహించాలని అవగాహన కల్పించినట్లు సునీత తెలిపారు.అనంతరం గ్రామస్తులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ ఏ మల్లికార్జున్‌రావు,అంగన్‌వాడీ వర్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు.




## గుడ్లూరులో పట్టపగలు చోరీ-నాలుగు సవర్ల బంగారం అపహరణ

**గుడ్లూరు శిఖరజనసాక్షి:** వందల మంది ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నా రు, ఎదురుగా పోలీస్ స్టేషన్ ఉంది.అయినా దొంగలు బరి తెగించి పట్టపగలే బస్టాండ్ సెంటర్ వెనకవైపు ఉన్న ఇంట్లోకి చొరబడి బంగారు నగలు చోరీ చేశారు. సంచలనం సృష్టించిన ఈ సంఘటన మండల కేంద్రమైన గుడ్లూరులో శనివారం జరిగింది.వివరాలు ప్రకారం బస్టాండ్ వెనుక వైపున శ్రీనివాసులు నివాసం ఉంటున్నాడు.శనివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శ్రీనివాసులు తన భార్యతో కలిసి పొలానికి వెళ్ళాడు.ఇంట్లో ఉన్న వారి కుమారుడు విష్ణు భోజనం చేయడానికి వంటగది దగ్గర ఉన్న దొడ్డి తలుపును తీయగానే అప్పటికే అక్కడ మోటివేసి ఉన్న ఇద్దరు యువకులు ఇంట్లోకి చొరబడ్డారు.ఈ హఠాత్ పరిణామానికి నిర్ఘత పోయినా విష్ణు తేరుకొని వారిపై తిరగబడ్డాడు. ఇద్దరు దొంగలు విష్ణువుని గట్టిగా పట్టుకుని నోరు మూసి కింద పడవేసి గాయపరిచారు. అక్కడే ఒక గదిలో స్టీల్ బాక్స్‌లో పెట్టి ఉన్న రెండు ఉంగరాలు,ఒక నల్లపూస దండను దొంగలు అపహరించుకొని పారిపోయారు.దీంతో చేరుకున్న విష్ణు వెంటనే తలుపులు తీసుకొని బయటకు వచ్చి కేకలు వేస్తూ పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఎస్సై వెంకట్రావు వెంటనే చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సుమా రు నాలుగు లక్షల రూపాయల విలువైన బంగారం అపహరణకు గురైనట్లు బాధితులు తెలిపారు. పట్టపగలు వందల మంది జనాభా తిరుగుతున్న బస్టాండ్ సెంటర్లో,పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఇంట్లో దొంగలు బరితెగించి బంగారాన్ని అపహరించడంతో ప్రజ లు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.